ಶ್ರೀ ಜಿನಸೇನ ಮಹಾರಾಜರು

Sl No. 518

13422

శ్రీ

జానకీరామశతకము

ఆనన్తన్న వేంకటరత్నము

వెల 0—2— [రిజర్వుడు

జానకీరామశతకము.

మొదటికూర్పు 500 ప్రతులు

పీఠికాపురవాస్తవ్యులగు

ఆవంత్స వేంకటరత్నముగారిచే

రచియింపఁబడి ప్రకటింపబడియె.

నాహః వట్టమట్ట శేషగిరిరావుగారిచే జార్జిప్రెస్ యందు ముద్రితము

1922.

కాపీరైటు] వెల 0—2—0 [రిజర్వుడు

విజ్ఞప్తి.

ఆర్యులారా!

శ్రీజానకీరాముని వినుతించి వ్యాసనారద కాళిదాసాదిమహామహులే తృప్తి నొందలేదు. అట్టి శ్రీరాముని చరిత్రము నెందరెందరు కవులో గద్యపద్యములఁ గొనియాడిరి. త్యాగరాయాదిగాయకతల్లజులు స్వగీతాగానములచేఁ గొనియాడి కొనియాడి తద్భక్తి పారవశ్యవిశ్రాంతులైరి. ఆనిశ్చలబుద్ధికి యీయనంతప్రేమకు నంతము కన్పించకున్నది. ఏ [illegible] సుపుత్త్రునకు రామనామమున్నఁ [illegible]? ఆనందతన్మయత్వముఁ గల్గింపదు? అట్టిభక్తి శైలీ తరంగములలో నిదియొక యుపాంగము. లక్ష్మీమనోహరునిపాదకమలములనుండి ప్రవహించిన జాహ్నవీసుధామధురసరిత్తో ముఖములనల [illegible] యమాలమనోహర భక్తిరసాధిక్యముచే [illegible] కవితా [illegible] మునఁ బ్రవహించును. దానిసాహసకార్యముగాదు. [illegible] దాని [illegible] యాత్మశాంతి గలుగదు గదా!

యథాశక్తి నాజానకీమనోహర పాదచింతనానంత తరంగిణి [illegible] ఆవంత్స వెంకటరత్నముగారో [illegible] నాటకముల శతకము [illegible]. మేమందఱ మెంతో ప్రోత్సాహించినను దినదినము [illegible] యుంప నాశ్రేఁ [illegible] యనియాయన భయముగాఁ బోలును. అంతరంగమున నున్న భక్తిభావము లేకపోయిన సుదికిగ్రింద

రూపముగాం జెనోత్తద్గ్రంధమునదానిఁ బ్రచురపరచి సర్వజనపఠనీయముగా నొనర్పుఁడని మేముగోరనెట్టకేల కాతఁడంగీకరించెను. సాధారణముగఁ గవికిఁగలిమియు విత్తవంతునకు విద్యయునుండుట యరుదు. అందుచే నీయనకు వలయుద్రవ్యము పెద్దాపురోన్నత పాఠశాలా విద్యార్థిబృందమును, మఱియు నాతని శ్రేయోభిలాషులను సమకూర్చి తమమిత్రులయందును శ్రీజానకీపతియందునున్న ప్రేమభక్తులఁ బ్రదర్శించిరి. ఈయన దీనిని IV ఫారములో నుండ రచియించెను. ఇప్పుడీతఁడు VI ఫారములో నుండుతరుణమునకుఁ గాని యీయన పేటికలో నింతకాలము బందీకృతమైయున్న శతక కుసుమసౌరభము జగంబున వ్యాపింపఁజాలకపోయెను.

దీని శైలి సులభము. సామాన్యజనగ్రాహ్యము. భక్తిరస బంధురము. ఈయన కవ్వటి శైలికిని యిప్పటికి నెంతయో యంతరమున్నది. కాని గ్రంథకర్త చేయఁబూనిన కొన్నిమార్పులఁ జేయనీయకయే ముద్రింపించుఁడని మేము కోరితిమి. బాలకులవచ్చియుఁగాని మందాల భాషణంబులే కదా "విమలసత్త్వాంబు సుఖకరా విరతలక భూషణము లౌర తనయుల భాషణములు" అను నార్యోక్తి లాహ్లాదమ్మాకర్షణ మొనర్పఁజాలవి. — మరియును దీనిభూతి నొనర్పనవి. —

తన రామభక్తి గీతాగానములకు నన్నువిడక ప్రేరేపించుచుండు దని నియోగించినందుల కీగకవి కృతజ్ఞతాభివందనంబుల నర్పించుచున్నాఁడను. పరమేశ్వరానుగ్రహముచే నాయత్తమగు నీతిహృదయము భక్తిరసప్లావితగ్రంథములఁ జేయుటయందు నిమగ్నమైయుండునుగాక యని కోరుచు శ్రీజానకీపతి నీతనికి శుభములొసఁగి బ్రోచుగావుతయని ప్రార్థించుచు విరమించుచున్నాఁడను.

గీ. జానకీరాము! రామభూజాని!; యనుచు,
భక్తిభావరసాన్విత భవ్యగీత
కుసుమములఁ గోసలాత్మజుఁగొల్చి, బాల్య
మందె, ధన్యతనొందె, నీగ్రంథకర్త!

ఇట్లు,
విబుధజనవిధేయుఁడు,
బుద్ధవరపు పట్టాభిరామయ్య,
పీఠికాపురరాజావారి కళాశాలావిద్యార్థి.

వసంతకుటీరము,
కాకినాడ,
16-9-22.

శ్రీ

జానకీరామశతకము.

తే, గీ. శ్రీమహావిష్ణుఁ డవు నీవు శ్రీకరుండవు
దీనులను నేలుచుండెడి దిక్కు గావ
దయను నన్నేలఁ గల్గిన సంస్తుతింతు
రామ శ్రీరామ జానకీరామ రామ 1

తే, గీ. దండమో కృష్ణ వరద ముకుందుఁ డండ్రి
దండమో లోకపాలక చంద్రవదన
దండమో దేవ కావు నీయండ నన్ను॥ రామ॥ 2

తే, గీ. రామ శ్రీరామ రఘురామ రామ యనుచు
నిన్ను దలఁచిన సజ్జనావళుల నెపుడు
బ్రోచుచుందువు నదులనో కృపను నీవు॥ రామ॥ 3

తే, గీ. లేదు నిలుకడ నామది, లేదు నెమ్మి,
లేదు నూతనమౌ సుమంతి, లేదు శాంతి,
ఎటుల నేలెదో దయతోడ నిపుడు నన్ను॥ రామ॥ 4

తే, గీ. నిన్ను నేవేళనైనను నెమ్మనమునఁ
బ్రార్థనలఁ జేయుచుండెడి వారలెల్ల
బ్రతికియుండిన నింటను నిముసమే లేరు॥ రామ॥ 5

తే, గీ. నిన్ను బూజింతు, వినుతింతు, నిశయుఁ బవలు
నీదు చరితంబు వినుపింతు నేర్పుతోడ,
ధరణిఁ గరుణను నన్గావ భరము నీదె॥ రామ॥ 6

తే, గీ. ఖలుఁడఁ, బాపుఁడఁ, కుటిలుఁడ, గర్వయుతుఁడఁ,
క్రూరుఁడను నేను న్యాయవిదూరుఁడ నిఁక
వేగఁ బ్రోవుము నిన్నునే వేఁడుచుంటి॥ రామ॥ 7

తే, గీ. ధనికుఁడై భువినొక్కఁడు తనరుటకును,
పండితుండై మఱొక్కఁడు పరగుటకును,
కారణము పూర్వజన్మంపుకర్మ గాద? రామ॥ 8

తే, గీ. జలము లేరీతిగను పల్లములకెలుఁగునో,
సృష్టి జరిగెడి సంగతుల్ స్రష్టవైన
నీవెయుండుదువట్లనే నిశ్చయముగ॥ రామ॥ 9

తే, గీ. ఎట్లు నిన్గొల్వవలెనో మఱెట్లు నిన్ను
బూజలను జేయవలెనొక్కొ, బోధపడదు,
శక్తి కొలఁదిని స్తుతియింతు భక్తితోడ॥ రామ॥ 10

తే, గీ. తల్లిదండ్రుల నవలకుఁ దరలఁ గొట్టి
మనుచు దుర్బోధనలఁ జేయు జనులకిలను
బుద్ధిఁ గఱపుటకీవేల సిద్ధపడవు? రామ॥ 11

తే, గీ. అంతమేమియు లేనట్టి చింతలెల్లఁ
గలుగుచుండె నదేలనో తెలియరాదు,
శాపములఁ బాపు నన్నుఁ గాచి॥ రామ॥ 12

తే. గీ. ఎన్ని చూచినఁ, దలంచిన, నెన్ని విన్న,
నించుకైనను ఫలమదియేమి లేదు;
నిన్నుదలఁచుట యొక్కటే నేర్పుఁగల్గి॥ రామ॥ 13

తే, గీ. జ్ఞానశీలురు, భక్తులౌ మానవులను,
బ్రోచుటది లెక్కగాదయో పూజ్యచరిత
అవని నావంటి మూఢుల నారయవలె॥ రామ॥ 14

తే, గీ. బిలముగల యట్టిఘటమున జలమదెట్లు
తఱఁగుచుండునో యారీతిఁ దఱఁగునరుల
యాయువుల నెల్ల, నిజగాన రకట జనులు॥ రామ॥ 15

తే. గీ. పట్టఁగాలేదు హరిదాసు వాదములను,
భాగవత రామ కథలను భారతమును
తెలిసికొనలేదు ; నీవె నాదిక్కుసుమ్ము॥ రామ॥ 16

తే, గీ. ఎన్ని యోగ్యులు గల్గిన నెట్టులైన,
ధ్యానమే చేతుఁ గాని నిన్ తథ్యముగను,
వేరు మార్గంబుఁ ద్రొక్కను వేగసెలు॥ రామ॥ 17

తే, గీ. నిన్ను దలఁచుచు భక్తితో నీకుదాసు
లౌచునుండెడి వారలకందఱకును,
భోగ భాగ్యంబు లొసఁగుచుఁ బ్రోతుగాదె? రామ॥ 18

.. ఎట్టిజడుఁడైన జగతిలోఁ బట్టుఁబట్టి
కామమును, క్రోధ, లోభాదికములవీడి,
భక్తితో ధుత నిన్గల్ప ముక్తినొందు॥ రామ॥ 19

తే, గీ, సంతతముఁ గొల్తు భక్తితో స్వాంతమందు
శ్రీరమాకాంత భక్తమందార కృష్ణ
జీవనాధార నిన్నుసేవన కావ, రామ॥ 20

తే, గీ. ఆంజనేయుని బంటుగా నాదరించి,
వాలి నణచి సుగ్రీవుని వాంఛఁ దీర్చి,
యేలితివి గాదె! యెట్లె నన్నేలుమయ్య॥ రామ॥ 21

తే, గీ. ఐహికపు వాంఛలనువీడి, యాత్మసుఖము
వీడి, యన్య సందేహముల్ వీడి, నిన్ను
మానసిఁ బూజింపమోక్షము బడయునరుఁడు॥ రామ॥ 22

తే. గీ. తుమ్మెదలుఁ గొనుచుండును గుణ్యములనె,
పద్మములను నీపుష్పముల్ మానఁ
దుచ్ఛుఁ డెమ్మనను కావుమా రాముఁడనేగ॥ రామ॥ 23

తే. గీ. కన్నులకు రాని యయ్యె. సుందరమయ్యెఁ,
గొల్లమయ్యెను, గాయమును గొప్పదయ్యె,
వేయునంటి నీమహిమంబు విశ్వమెల్ల॥ రామ॥ 24

తే, గీ. నీదు పదపద్మములను, మానసపు భక్తి
జనులబోధించ నెల్లను, మనమునందు
నవిత్రయుంటిని నాదు నేనెమ్మనెంచుము॥ రామ॥ 25

తే, గీ. నారదుని భారతిందమ్ము నారతంబు
నేనలను భక్తిగోరెద
మెల్లఁ బాపెఁ జేయఁ గల్గెనె?
గొలుతును ముక్తినిమ్ము॥ రామ॥ 26

తే. గీ. పరమపావనముఁ దెలియుము ధన్యభణితిఁ
దెలుఁగుశక్తియు, నిన్నునే నిరతమును ద
లంచు నిశ్చలబుద్ధియు, లలినొసఁగుము॥ రామ॥ 27

తే. గీ. పెండ్లి గానుచును మొదట వాపిదపపిల్ల
లనుచు నేలఁ గూర్చెదవని యాన్నివమ్ము
సుమ్ము; మోక్షమార్గమె నాకుఁ జూపవేగ॥ రామా॥ 28

తే. గీ. ఎందఱెందఱో తరియించిరి నిన్ను
భజనచేయుచు మిక్కిలి భక్తితోడ,
దీనవత్సల నన్నేల దిక్కునీవె॥ రామ॥ 29

తే. గీ. మంచియును, జెడ్డయును నరుఁ డొందుఁగాని,
తల్లి దండ్రియుఁ దనయులు దారలైన
నంత మొందినతరువాతఁ జెంతరారు॥ రామ॥ 30

తే. గీ. ఎవనిపల్కుల కేటివో, యెవనిభావ
మెట్టిదో, యింతయైనను నెవఁ డెఱుంగు?
నీకె తెలుసును సకలంబు నీరజాక్ష॥ రామ॥ 31

తే. గీ. ఇలనబద్ధంపు సౌఖ్యంబు లిచ్చుచుండి
తనువునిలుపుట కంటెను, దలఁపుమదిని,
తిరిపమెత్తుచు సుఖముగఁ దినుటమేలు॥ రామ॥ 32

తే. గీ. కొన్నిదినములు పేరాముఁ గొన్నిదినము
లుపవ్రతికవలెను గావ్యుచుండుఁ బ్రా
లకుమ, గా[illegible] తె[illegible]ని॥ రామ॥

తే, గీ. నీదు పరిపాలనంబును, నీదు దయయు,
నీదు రూపము, మహిమయును నీదు సుహితము,
శక్యమా నాకు నుతియింప సద్గురుండ॥ రామ॥ 34

తే, గీ. మంచిచెడ్డలకెల్లను మానసంబె
కారణంబౌచుఁ జెలఁగును గాదె? గానఁ
గట్టిపెట్టఁగవలెనిట్టి కటికమనసు॥ రామ॥ 35

తే, గీ. ఒరుల దూషింపకుండఁ, దానొరులవలన
నిందలను బొందకుండంగ, నేర్పుతోడ
సంచరించెడి మనుజుఁడె సజ్జనుండు॥ రామ॥ 36

తే, గీ. గురువె తండ్రియు, దైవము, గురువె దాత,
యనుచు మనమున నెవఁడు తానవరతముఁ
దలంచుచుండునో, వాఁడెసూ ధన్యతముఁడు॥ రామ॥ 37

తే, గీ. జపము, లర్చలు, నిష్ఠలు, జన్మములును,
భార్యబిడ్డల పోరున బ్రతుకుటయును,
ఘనమె! నిన్గొల్వకంటెను జనులకిలను॥ రామ॥ 38

తే, గీ. సత్యమూర్తిని బల్కుచు, సంతతంబు
భక్తితోడుత నిన్గొల్వు వారలకును
నాకలోకమె కాదె? యోలోకజనక॥ రామ॥ 39

తే, గీ. ఆపదలనెడఁ బాపుచుఁ బాపములను
బారఁదోలుదువనుచు నిన్ భక్తితోడ
స్వాన్తంబున నమ్మితి మరువకునను॥ రామ॥ 40

తే. గీ. కష్టమైనఁ గూడి తెలియఁగుడుచుఁ గష్టములకుఁ
బాలుగాక యాసక్తముల్ నలుకకుండఁ,
బాలనముఁ జేయు వేఁడెద బహువిధముల॥ రామ॥ 41

తే, గీ. మాతగా నెంచవలయును లాంతినాతిఁ,
దలఁపఁగావలె నార్యులై దైవమనుచు,
సురిగముగ నెంచవలయును బరులధనము॥ రామ॥ 42

తే, గీ. అన్నదమ్ములఁ బిలువని యట్టివారు,
ననవరతమును నిన్నొల్వనట్టివారు,
నోరు గాదది మటిపాడు నూయి గాని॥ రామ॥ 43

తే, గీ. ఎవ్వరిని వేడికొందు? నికేవు దిక్కు?
తల్లి దండ్రియు, మఱియన్నదమ్ములెవరు?
నీవె నాకిఁక సర్వము, నిన్నె తలఁతు॥ రామ॥ 44

తే, గీ. యాత్రలకుఁ బోయి తీర్థంబులాడలేదు,
ఈయ లేదట్టి దానంబులెవరికైన,
నీదు పదములె నమ్మి నే నెమ్మనమున॥ రామ॥ 45

తే, గీ. ముక్తి నిమ్మని కోరిన మూఢజనుల
కేలనీయవు ముక్తి గోపాలబాల
భక్తులకు నేలఁ గోరకముక్తి నిత్తు? రామ॥ 46

తే, గీ. విద్యఁ గలిగిన మనుజులు వినయ [illegible] త
కలిగియుండఁగవలెను, వృక్షము [illegible] ల్లఁ
బండ్లభారంబు కొలఁ [illegible] రామ॥ 47.

తే, గీ. పట్టుకొనఁ బోవ నక్కగుల్ పట్టునడక
దాగియుండెడురీతిని, దాగియుండు
నిఖిలజగమంత నీలోన నిశ్చితముగ, రామ॥

తే, గీ. సమసిపోవును కాయంబు సత్యముగను
బుద్బుదంబులభంగిని, ప్రుషపు నెప్పుడో,
జనులు దీనిని గానక నేము మనుంద్రు॥ రామ॥

తే, గీ. వేదములఁ దస్కరించి తా వేగఁ బోయి
జలనిధిని దాఁగిన యసురుఁ జంపి, వేద
ములను దెచ్చిన యామీనమూర్తి వీవు॥ రామ॥

తే, గ. తండ్రిచేతన నేక బాధలను బడిన
ఘనునిఁ బ్ర[illegible]
నిన్ను భజియించు నరసింహ నిర్మలమతి॥ రామ॥

తే, గీ. అసురులను జంపి తపసుల యాగములను
గాచి, రాతినాతిగఁ జేసి, కంసుఁ జంపి,
యలరుచున్నావు ధరణిలో ననవరతము॥ రామ॥

తే, గీ. అడుకులొకకొన్నిగొని తొల్లి యక్కుచేలుఁ
గాచితివి దంతసంబున గాసిఁ దీర్చి,
ధనికునిగఁ జేసి; నీవంటిదాతగలఁడె? రామ॥

తే, గీ. కోకలూడ్చంగ సభలోనఁ, గూర్మిఁ గల్గి
బ్రోచితివిగాదె ద్రౌపదిని? పుణ్యచరిత
అట్టినీకిప్పు నన్నాదుటనఁగ నెంత? రామ॥

తే, గీ. మకరిచేగాసి నొందినమదగజంబు
నెట్లు దయతోడఁ గాచితి, వట్టినన్నుఁ
కరుణమీఱఁగ నేలుమోక్షములనాథ॥ రామ॥ 55

తే, గీ. విష్ణుఁడవునీవునిండియు విశ్వమందు
ఘనమునీంద్రులకైనను గానఁబడవు;
నాకుగోచరమౌదువే? లోకనాథ॥ రామ॥ 56

తే, గీ. ఇలనుసంపదలఖిలంబుఁ గలిగియున్న,
శాస్త్రపఠనంబులెన్నియో సల్పియున్న,
భూతదయలేక మర్త్యులు పొగడఁబడరు॥ రామ॥ 57

తే, గీ. ఎండమావుల, నెట్లు నీరుండునట్లు
భ్రాంతిఁ గొలుపునో; సంసారరక్తియట్లె
భ్రాంతిఁ గొలుపును మనుజుల భావములను॥ రామ॥ 58

తే, గీ. సాగరంబననొప్పు సంసారమిలను
వీడి. నిన్గొల్చుకంటెను వేరెయాశ
లేదు నాచిత్తమందున లేశమైన, రామ॥ 59

తే, గీ. కాశిగయలకుఁ బోయి నిన్గాంచుటేల?
మాయనంటనివాఁడవై మసలుచుంటి
నీవెచటలేవు పూజింప? నెఱుకయున్న॥ రామ 60

తే, గీ. జనవిభుఁడులేని భూమియు, జనులులేని
పురము, శారికాశూన్యపంజరము, ధాత్రి
భక్తిలేనట్టిపూజయు వ[illegible]

తే, గీ. పావనతనొందవే లౌను పాయమింక
నేమియున్నది? కేశవ యోముకుంద
యనుచుఁ గొలుచుటకంటెను మనమునందు॥ రామ॥ 62

తే, గీ. సజ్జనులయందు ననురక్తి, సత్యసూక్తి,
నన్యకాంతాధనాసక్తి, యరసిచూడఁ
బాతకంబులుగావె యోపరమపురుష॥ రామ॥ 63

తే, గీ. పాడుపొట్టను బోషించి బ్రదుకుటకును,
మంచిచెడ్డలనెంచక మహినిజనులు
పెక్కువిధములవేసముల్ వేయుచుంద్రు; రామ॥ 64

తే, గీ. పతినివిడువని యలపతివ్రతయుఁ బోలె,
పందిరినివీడకుండు నావల్లివోలె,
విడువకుండఁగఁ గొల్చు వివేకినిమ్ము॥ రామ॥ 65

తే, గీ. క్రూరుడైనను, నందునిఁ, జోరుడైనఁ
దనయుఁ బ్రేమచే వీడనితండ్రిభంగి,
వీడకుండుము నన్నువేఁడుచుంటి॥ రామ॥ 66

తే, గీ. పర్వతములెల్లఁ బైఁబడ నోర్వవచ్చు,
నరయకేసరి దంష్ట్రముల్ బెఱుకవచ్చుఁ
బడయశక్యమె? సంసారబాధ్యతలను॥ రామ॥ 67

తే, గీ. క్షితిని యెందఱెందఱినొ రక్షించు నీకు
నన్ను రక్షించుటనునది చిన్నికృష్ణ
భాగ్యమా? భారమా? చిరాకా? పలుకవేల? రామ॥ 68

గీ. అలుక లేలను పలుమాఱు పిలుచుచుండ?
నితరునిగ నెంచఁ బోకు నీసుతునిఁ దండ్రి
ప్రార్థనలొనర్తుఁ మాపుమా పాపములను॥ రామ॥ 69

గీ. ఇతరకాంతలువలదు, నాకితరధనము
వలదు, వస్తువాహనములువలదు, వలయు
నిన్నుగొల్చుట యొక్కటే సన్నుతాంగ॥ రామ॥ 70

గీ. హరిపదముఁ గొందఱందరు, నచ్యుతుండ
పదముఁ గొందరుఁ బూజింతురవనినిన్నుఁ
గాని, శ్రీరామఁ యనుచు నేను బిలుతు॥ రామ. 71

గీ దానజాలజ్ఞానవ్రతముల మసలుచుండి
యెన్ని జపములఁ జేసిన నేమిఫలము?
కాన, నజ్ఞానమును దానిఁ గాల్పవలయు రామ. 72

గీ. తల్లికుక్షినిఁ గొన్నాళ్లు తల్లడిల్లి,
పుట్టి, యెట్టులో, యెప్పుడో, గిట్టనేల?
తెల్లయిడుమలఁ పడుజన్మమెత్తనేల? రామ. 73

గీ. నగుకరుణచేయంత్రముల్ నేర్పుఁగల్గి
యతివిచిత్రంబుగను జేసి యలరుచుండ్రు
నగుడయలేకయున్నచో నిపుణుఁ డెవఁడు? 74

గీ. కరములను మానసంబును, గరుణతోడ
నొసఁగినను బూజ సేయకయుంటి నేను;
నాదుతప్పులక్షమియించి నన్నుఁ బ్రోవు॥ రామ॥ 75

తే, గీ. సృష్టినంతయు సేలెడి స్రష్టనీవ
యొక్కరుఁడవంచుఁ, దలచి నేయుల్లమునను,
తల్లి దండ్రియు, నీవంచుఁ దలఁచుచుంటి॥ రామ॥ 76

తే, గీ. తనదు సూపమదంబునఁ దనతనువును
శాశ్వతంబని యెంచుచు సమ్మదమునఁ
దిఱుగుచుందురు కుమతులు ధరణిలోన॥ రామ॥ 77

తే, గీ. ఒకరిపై నిచ్చకంబుల నొకరుపలుక
దండతాడిత భుజగము మండిపడెడు
రీతిఁ గోపింత్రు కొందఱు నీతివిడచి॥ రామ॥ 78

తే, గీ. పారమేమియు లేని సంసారమిలను
వీడి, నిన్గొల్చుచుందురు విబుధులెల్ల,
వారి నిజ్జేరుచుందు రవార్యచరిత॥ రామ॥ 79

తే, గీ. అరఁటివనమున నెపుడైన హస్తి విడుప
విదళనముఁ జేయుమాడ్కిని విశ్వమందు
జడులుచూతురు చెఱుపసజ్జనులనెల్ల॥ రామ॥ 80

తే, గీ, తాముఁ దినకుండ బీదకుధర్మమీక
దొంగలకుమాత్రమర్పించి బెంగటిల్లు
ధనికులెందఱో ధరణిపైఁ దనర నేల? రామ॥ 81

తే, గీ. తల్లిదండ్రులఁ గొల్వని తనయుఁ డేల?
దానధర్మముల్ సేయని ధనమదేల?
భక్తితో నిన్నుఁ బొగడని బ్రదుకదేల? రామ॥ 82

తే, గీ. పిండ మెప్పుడో మోక్షప్ర తొందరేల?
తనువు దుర్వ్యాసంబుఁ జేసి? నన్నితఁడటంచు
నెంచవలదిఁకఁ, గాలంబు మించుమందె॥ రామ॥ 83

తే, గీ. పూరుషుండు జేయుచుండెడి పుణ్యమనిఁ
న్నదయ్యెను బరమునన్నెకట్ట-
వింటిఁ గొలిచెడి మట్టికి బీజమొంటి॥ రామ॥ 84

తే, గీ. జారచోరకృత్యులకెల్లఁ జాగరిల్లి,
తురుపులాడును సతతంబుఁ దుంటరులను
గూడి చరియించునట్టి దెన్నఁ గుమతి కాఁడె? రా॥ 85

తే, గీ. నిన్ను నిరతంబు భక్తితో నిశ్చలముగఁ
దలఁచువారల హర్షంబుఁ దరమెపొగడ?
సర్వమైనను వసుధలో నిందమైన॥ రామ॥ 86

తే, గీ. తనదుకోపంబె తలఁపంగఁ దనకుదాయ,
తనదు శాంతమె తోడవును, దనకురక్ష,
తనదు దుఃఖమె నరకంబు, తథ్యమిలను॥ రామ॥ 87

తే, గీ. ఎవ్వఁడేలుచునుండెనో యీజగంబు,
వతఁడె దేవుఁడటంచును, సతతమిలను
భజనఁజేసెడివారలే భక్తవరులు॥ రామ॥ 88

తే, గీ. ఎన్నిరోగములున్న మఱెన్నియున్న,
బ్రదుకఁ జూచును దేహియు బహువిధములఁ
గారణంబేమి? దీనికి కమలనాథ॥ రామ॥ 89

తే, గీ. తనదు గారిమమునందునఁ దపసితనయుఁ,
దన పెరటిచెట్టుమందును, తనదు భార్య
రూపలావణ్య మన నేలగో యము మందురి ? రామ॥ 90

తే, గీ. సుఖము, దుఃఖము, గల్పించుచుందు నీవె,
చీమదోమలు మొదలుగా జీవకోటి
నెల్ల రక్షించుచుందు నీ యిలను నీవె, రామ॥ 91

తే, గీ. అంటి, నిను నే తనయుఁడనంటిఁ, గరుణ
మను ప్రమంటి, నిన్నెప్పుడు మాఱనంటి,
నీ పదిక్కంటి, దాసుఁడనని యంటి, రామ॥ 92

తే, గీ. శరణు శరణని యన్నచో శత్రునకును
శరణమీయంగ వలెఁ గాదె ధర్మరతులు ?
శరణటన్నను నాకేల శరణమీవు ? రామ॥ 93

తే, గీ. భోగభాగ్యంబు లిమ్మంచుఁ బొగడ లేను,
నిన్ను గోరెద దొక్కటే నేను దగ్గ
కరుణతో జను నన్నిలఁ గావుమనుచు, రామ॥ 94

తే, గీ. భజనఁ జేయుదుఁ బాయని భక్తితోడ
నిన్నె వెలయమ్మి యుండి నే నిశ్చయముగఁ
దాలమూంచెదవో, మఱి నీటఁ బాఱవైతో, రామ॥ 95

తే, గీ. నిన్ను గొల్చుచుండంగ, నిరతము నిఁక
నాదు మొఱలాలకింపక న్నా చెవిటనో
దాగియుండఁగఁ బోలునే ధర్మపాలఁ రామ॥ 96

తే, గీ. ఎంత వేఁడిన, నీకుఁ గర్వింతురైన
మనసు కరుగదు నాతోడ మాటలాడ,
పంతమా స్వామిఁ నాపైని బద్మనాభ॥ రామ॥ 97

తే, గీ. చిక్కితివి నీవు రాదింక చిక్కనన్ను,
చిక్కులను బెట్టుచుండంగఁ జేయకు ప్రభువ
వేసరిలక, నన్నేలుకొను నాసుదేవ॥ రామ॥ 98

తే, గీ. చంపినాఁడను పిండీని జనులఁ జనయి
తల్లిగర్భమునందున దాగితోల్లి
యట్టి యూరము, నిర్భాగ్యు నాదరంపు, రామ॥ 99

తే. గీ. అక్కసెల్లెండ్రు, సోదరులైన గాని
దిక్కు లేనట్టి నాకు, శ్రీదేవ నీవె
దిక్కు; కానఁగా రావె యీదీనునిప్రభు॥ రామ॥ 100

తే, గీ. చేసినాఁడను జాలనే దోసములను
గానినిప్పుడొంగు చుంటినిఁ; గరుణతోడ
రక్షకత్వము వహియింపు కష్టపడి॥ రామ॥ 101

తే, గీ. అమరసన్నుత రక్షక కమలనాభ
దీనపోషక శ్రీధర దివ్యరూప
రావవస్దావ? పరమాత్మ, దేవ! కృష్ణ॥ రామ॥ 102

తే, గీ. తేటగీతలతోడనో దేవ నీకుఁ
బద్యములువ్రాసి శతకంబు భక్తితోడ
నర్పణముఁ జేసితినొ నాను [illegible]

తే, గీ. సలలితానంత్సగుణుఁడుఁ గాశ్యపసగోత్రుఁ
డమలవేంకటరత్న సన్నాహ్వయుండుఁ
బీఠికాపురవాసుఁడు వినుతిఁజేసె॥ రామ॥ 104

తే, గీ. మంగళము లోకపాలక! మాన్యచరిత!
మంగళము సాధుపోషక! మంగళంబు
మంగళము నీకు శ్రీపతి మంగళంబు॥ రామ॥ 105

సంపూర్ణము.

సవరణ.

—:0:—

శతకములో 63 పద్యము పొరబాటుగాన సవరించుచున్న వల
గును.

2 వ పా, గీ. అన్యకాంతాధనాసక్తమరయలేక
యుండుమాలు గాదె పద్యాసులుద్దయందు॥ రామ॥

శ్రీరామాయణ కథాసంగ్రహామృతము.

రఘురామచంద్రమూర్తీ॥ రక్షించుమయ్యా!

విశ్వామిత్రుని వెంట వేవేగ చనువేళఁ
తాటకను ద్రుంచి రక్కసులను జంపినయట్టి॥ రఘు॥ 1
జనకుని విల్లు విరిచి జానకిని పెండ్లియాడి
ప్రజలను దయతోడఁ బాలించినయట్టి॥ రఘు॥ 2
కైకయరాజపుత్రి కైకేయి వరములవల్ల
వేడ్కతోఁ గానలకు వెడలినయట్టి॥ రఘు॥ 3
తమ్ముఁడు భరతుండు తండ్రిమృతిని గల్పఁగ,
చిత్తంబులో మిగుల చింతిల్లినయట్టి॥ రఘు॥ 4
పాలింపరమ్మని భరతుఁడు వేడఁగ,
మెచ్చుచుఁ బాదుకల నిచ్చినయట్టి॥ రఘు॥ 5
పెండ్లియాడుమని పెంకి రక్కసి యొకతె,
దగ్గఱకుచేరి దండించినయట్టి॥ రఘు॥ 6

బంగరుమాయలేడి పరుగిడిరాఁగాను,

పట్టిభూపుత్రికీయఁ బరుగిడినయట్టి॥ రఘు॥

రావణుఁడు సీతను లంకకుఁ గొనిపోవ,

సుదతి విపులా సుతను వెదకినయట్టి॥ రఘు॥

మహిని ధరణిజజాడకు మారుతీసుగ్రీవులతో,

మిక్కిలిమైత్రిగోడ మెలఁగినయట్టి॥ రఘు॥

నగములుపలపించి నడవంగరత్నాకరముకా,

దిట్టంబుగాఁ గపులచేఁ గట్టించినయట్టి॥ రఘు॥

కలన, రావణకుంభకర్ణాదులనుద్రుంచి,

సీతామహాదేవినిఁ జేకొనినయట్టి రఘు॥

వేడ్కతో బాపంత్ల వేంకటరత్నమును

తనయునిగాఁబ్రోవఁ దలఁచినయట్టి॥ రఘు॥